క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పామూరు: మండలంలోని రావిగుంటపల్లె గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని శాఖల అధికారులు, వలంటీర్లు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో అంకమ్మతల్లికి పాలపొంగళ్లు



అంకమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

కందుకూరు అర్బన్: పట్టణంలోని అంకమ్మతల్లి పాలపొంగళ్లు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అంకమ్మతల్లి భక్తులు తమ ఇళ్ల వద్ద భక్తి శ్రద్ధలతో పొంగళ్లు పెట్టుకొని అమ్మవారికి నైవేద్యం పెట్టి పొంగళ్లు సమర్పించారు. అమ్మవారి దర్శనం వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని ఆలయ ఈఓ కృష్ణవేణి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ ఏర్పాటు చేశారు. అంకమ్మతల్లిని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం అంకమ్మతల్లి పునఃనిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే డీఎస్పీ కండే శ్రీనివాసరావు, ప్రకాశం జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గ్రంధి మాధవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవతల వారసత్వపు ధర్మకర్త దివి లింగయ్యనాయుడు, ఆలయ కమిటీ సభ్యులు తల్లపనేని వెంకటేశ్వర్లు, మాదాల మాల్యాద్రి, ఆవుల మాధవరావు, విశ్రాంత ఎంపీడీఓలు వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట పెన్నిధి సీఎం వైఎస్ జగన్



ఇలవరలో కార్యకర్తలతో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

ఇలవర(కొండపి): సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి పాలిట పెన్నిధిగా నిలిచారని కొండపి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని ఇలవర గ్రామంలో ఎస్సీ కాలనీ వద్ద ఆదివారం సాయంత్రం వైఎస్సార్ సీపీ నాయకులు దివి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎగురవేశారు. కార్యకర్తలు నాయకులు కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అశోక్‌బాబు సతీమణి వరికూటి లక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గోగినేని వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత అశోక్‌బాబుకు దివి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.

అగ్ని ప్రమాదాలపై సమాచారం ఇవ్వాలి



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి రమణారెడ్డి, ఫైర్ సిబ్బంది

టంగుటూరు: అగ్ని ప్రమాదాలు సంభవించిన వెంటనే ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని అగ్నిమాపక శాఖాధికారి రమణారెడ్డి సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. వేసవిలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వంట గ్యాస్, విద్యుత్ స్విచ్ బోర్డుల వినియోగంపై మహిళలకు ప్రదర్శన పూర్వకంగా వివరించారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

మత విద్వేషాలను రెచ్చగొడుతున్న కేంద్ర ప్రభుత్వం

ఉలవపాడు: కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతుందని సీపీఎం నాయకుడు కుమార్ అన్నారు. ఆదివారం ఉలవపాడు పరిధిలో ప్రచార భేరి నిర్వహించారు. ఎనిమిదేళ్ల బీజేపీ పాలనలో కార్పొరేట్లకు రాయితీలు కల్పిస్తూ కార్మికులు, కర్షకులపై భారం మోపిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమైందని ప్రభుత్వాలను విమర్శించారు. కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు, మన్నేటికోట, కరేడు, ఉలవపాడులో వారు ప్రచారం నిర్వహించారు. ఉలవపాడు మండల నాయకులు గౌస్‌బాషా, రాయులు, లలిత, రామ్మూర్తి, గోపాల్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో జగనన్న సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: 'ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో అందాయి.. ఇంటింటికీ తిరిగి పథకాల లబ్ధిని వివరించాలని' ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లతో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో తప్పనిసరిగా నిర్వహించాలు. ప్రజాప్రతినిధులు, కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు సమన్వయంతో వార్డుల్లో తిరిగి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు బాధ్యతగా రోజుకు ఉదయం 2 గంటలకు, సాయంత్రం 2 గంటలకు వార్డుల్లో, గ్రామాల్లో తిరిగి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమాన్ని తెలపాలన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టినప్పుడే అనుకున్న సమయానికి, పూర్తి లక్ష్యాన్ని విజయవంతం చేయడం సాధ్యమవుతుందన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులతో పాటు, ఆరు మండలాల్లోని పంచాయతీల వారీగా జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జనగ్ కార్యక్రమ నిర్వహణపై వార్డుల, సచివాలయ, పంచాయతీల వారీగా ప్రజాప్రతినిధులు, కన్వీనర్లతో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ సమీక్ష చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమ విజయవంతంకు చేపట్టాల్సిన చర్యలను క్షుణ్ణంగా వివరించారు.

టీడీపీ పాలన మొత్తం దోచుకోవడమే..

టీడీపీ పాలనలో దోచుకో.. దాచుకో.. తప్పా ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ధ్వజమెత్తారు. చంద్రబాబు మోసపూరిత పాలనను, అవినీతి, అక్రమాలను వివరించి ప్రజలను చైతన్య వంతులను చేయాల్సిన బాధ్యత కన్వీనర్లు, గృహ సారథులపై ఉందన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో ప్రతి ఇంటిని తిరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు అవుతున్న సంక్షేమ క్యాలెండర్‌ను తెలియజేయాలన్నారు. సంక్షేమ పథకాల ద్వార నేరుగా రెండులక్షల కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లోనే జమ చేశారని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, రామన తిరుపతిరెడ్డి, గాయం బలరాంరెడ్డి, జెడ్పీటీసీ ఒకే రెడ్డి, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్యరావు, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, పెన్నా వెంకటేశ్వర్లు, జిలానీ, పార్టీ మండల అధ్యక్షుడు, జేసీఎస్ టౌన్, మండల కన్వీనర్లు, సంగు సుబ్బారెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, అట్లా రామచంద్రారెడ్డి, జి.బొర్రారెడ్డి, చెరుకూరి సతీష్, భువనగిరి వెంకటయ్య, గజ్జల వెంకటరెడ్డి, పొల్లా సుబ్రహ్మణ్యం, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, శీలం సుదర్శన్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, మద్ది తిరుపతయ్య, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కన్వీనర్లు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు



చిమటలో విద్యుత్ ప్రభపై మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

మర్రిపూడి: పేదల జీవితాలల్లో వెలుగులు నింపాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. శనివారం రాత్రి చిమట గ్రామంలో గంగమ్మతల్లి తిరునాళ్ల సందర్భంగా వైఎస్సార్ సీపీ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై ఆయన మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాలతోపాటు అగ్ర వర్ణాల్లోని పేదల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్ పాటుపడుతున్నారన్నారు. నాడు–నేడు పేరుతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. పేద విద్యార్థులు చదువుకునేందుకు అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలతోపాటు జగనన్న విదేశీ విద్యాదీవెన సైతం అందిస్తున్నారన్నారు. చంద్రబాబు హయాంలో ఎవరికైన న్యాయం జరిగిందా? అని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల పేరుతో అర్హులకు అన్యాయం చేశారని గుర్తుచేశారు. ప్రజల సొమ్మును టీడీపీ నాయకులు, కార్యకర్తలు దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. వైఎస్ జగన్ సీఎం కాగానే సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాయని, పంటలకు మద్దతు ధర కల్పించి రైతులకు అండగా నిలిచారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బోగసముద్రం విజయభాస్కర్‌రెడ్డి, మొల్లల శివరామిరెడ్డి, నిమ్మారెడ్డి, ఓబుల్‌రెడ్డి, వాకా బాలకృష్ణారెడ్డి, సూరే రాఘవరెడ్డి, కొమర రమణయ్య, ఎం.శ్రీనివాసులు, బాలు, సిలార్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్ నిర్మించాలి



అయ్యప్పనగర్ పాత రైల్వేగేటు వద్ద నిరసన తెలియజేస్తున్న కాలనీవాసులు

సింగరాయకొండ: పాతసింగరాయకొండ పంచాయతీలోని అయ్యప్ప నగర్ పాత రైల్వే గేటు ప్రాంతంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించి తమ ఇబ్బందులు తీర్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. మూడో రైల్వే లైను నిర్మాణం కారణంగా గతంలో నిర్వాహణలో ఉన్న బ్రిడ్జిని మూసివేశారు. పాతసింగరాయకొండ పంచాయతీ మధ్యలో రైల్వే లైను ఉంది. పాఠశాల, ప్రసిద్ధి చెందిన వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, గ్రామ సచివాలయం రైల్వే లైనుకు అవతల వైపు ఉండగా, అయ్యప్పనగర్, బాలిరెడ్డినగర్, పోతుల చెంచయ్య నగర్, మల్లికార్జుననగర్, గవదగట్లవారిపాలెం కాలనీలు మరోవైపు ఉన్నాయి. గతంలో రైల్వేగేటు ఉన్నప్పుడు ఇరువైపులా రాకపోకలకు అనుకూలంగా ఉందని, పాత రైల్వేగేటు ప్రాంతంలో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఆదివారం మహిళలు, పురుషులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బుర్రాకి వినతి

కనిగిరి రూరల్: 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులందరికీ న్యాయం చేయాలని కోరుతూ ఆదివారం అభ్యర్థులు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు వినతిపత్రం అందచేశారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో క్వాలిఫైడ్ అభ్యర్థులు ఆదివారం ఎమ్మెల్యేను కలిశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల కొంతమందికే న్యాయం జరుగుతుందని, సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు. వెంకటేశ్వర్లు, ఆకుపాటి శ్రీను, భద్రయ్య, సురేష్, మాలకొండయ్య పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగికి ఆర్థికసాయం

లింగసముద్రం: స్థానిక పంచాయతీలోని జంపాల వారిపాలెం గ్రామానికి చెందిన కుందురు తిరపతమ్మకు క్యాన్సర్ సోకడంతో ఇంటి వద్దే ఉంటుంది. గంగపాలెం గ్రామానికి చెందిన ఎస్‌వీ కన్‌స్ట్రక్షన్స్ అధినేత చిరుమామిళ్ల కిషోర్ తన స్నేహితుడు షఫీ ద్వారా రూ.5 వేల నగదు, నిత్యావసరాలు అందజేశారు. ప్రతి నెలా నగదు, నిత్యావసరాలు అందజేస్తానని చెప్పారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమావేశంలో పాల్గొన్న 1971బ్యాచ్ విద్యార్థులు

కందుకూరు అర్బన్: పట్టణంలోని స్వర్ణప్యాలెస్‌లో 10వ తరగతి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆదివారం 1971 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌కు రూ. 47,500, బాలిక స్కూల్‌కు రూ.69,500 విలువైన బీరువాలను బహూకరించారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాల గ్రౌండుకు రూ.1,71,000 విలువైన గేట్‌ను బహూకరించారు. కార్యక్రమంలో జేవీ నాగేశ్వరరావు, చిన్న సుబ్రహ్మణ్యం, సయ్యద్ దావూద్, బాషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరినీ కలిపి కార్యక్రమాన్ని నిర్వహించిన దావూద్ బాషాను సన్మానించారు.

వృద్ధులకు అన్నదానం

కనిగిరి రూరల్: స్థానిక గార్లపేట రోడ్డులోని వృద్ధాశ్రమంలో సీఎస్‌పురం మండలం బొంతవారిపల్లికి చెందిన దుగ్గు రాజశేఖర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆదివారం వృద్ధులకు, అనాథలకు అన్నదానం చేశారు. తొలుత పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బీవీ రమణకు జ్యోతిరావు పూలే ఎక్స్‌లెన్స్ అవార్డు

కందుకూరు అర్బన్: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని తిరుపతిలో పూలే టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పూలే ఎక్స్‌లెన్స్ అవార్డు వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో పట్టణానికి చెందిన బీవీ రమణ జ్యోతిరావుపూలే ఎక్స్‌లెన్స్ అవార్డును అందుకున్నారు.



అవార్డును అందుకుంటున్న రమణ

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు



కనిగిరి 11వ వార్డులో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్



వంగపాడు, కృష్ణాపురం గ్రామాల్లో పథకాలను వివరిస్తున్న జెడ్పీటీసీ కస్తూరెడ్డి



జేసీఎస్ కన్వీనర్ సుబ్బారావుకు ప్రజామద్దతు పుస్తకాలు అందజేస్తున్న ఉప సర్పంచ్ వెంకారెడ్డి



సీఎస్‌పురంలో ప్రజలకు జగనన్న పాలనను వివరిస్తున్న నేతలు



ఎన్ గొల్లపల్లిలో పథకాలను వివరిస్తున్న ఎంపీపీ ప్రకాశం, సంగు సుబ్బారెడ్డి

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు లభిస్తున్నాయని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి అన్నారు. పట్టణంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని 11వ వార్డు కాశీపురంలో జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ తిరిగి సంక్షేమపథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. బి.తిరుపతిరావు, కోటిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు. 6వ వార్డులోని మాచవరంలో కౌన్సిలర్ పోతిరెడ్డి రాజారెడ్డి, కన్వీనర్లు, గృహ సారథులు పర్యటించారు. 13వ వార్డులో కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఖాలక్, మున్నా, మస్తాన్, నాయబా, మదార్‌వలి, వంశీ, ఆరీఫ్, మణికంఠ, నాగరాజు, కొండయ్య, కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. 10వ వార్డులో కౌన్సిలర్ దాసరి పద్మ, కన్వీనర్లు దాసరి మురళీ, సయ్యద్ రసూల్, ఖాదర్ ఖాన్, అబ్జల్, షకీలా, నాగరాజు, సాయి, నాగ, గిరి, నరేశ్, సురేంద్రలు, 8వ వార్డులో కౌన్సిలర్ షఫీ జాస్మిన్, ఆజాద్, 16వ వార్డులో కౌన్సిలర్ పులి విజయలక్ష్మి, పులి శ్రీను, టి.చిన వెంకటరామిరెడ్డి, 1వ వార్డు, 7వ వార్డుల్లో కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి శ్రీను, తమ్మినేని సుజాత రెడ్డి, శ్రీ రాం సతీష్, జానీ, షరీఫ్ శ్రీహరిరెడ్డి, కన్వీనర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికి తిరిగారు.

ఎన్ గొల్లపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కన్వీనర్లు, గృహ సారథులు మల్లికార్జున యాదవ్, దేగా నాగార్జున, సిద్ధపరెడ్డి, వెంకట నరసయ్య, బీరం కృష్ణారెడ్డి పాల్గొన్నారు. వంగపాడు, కృష్ణాపురం గ్రామాల్లో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, పార్టీ రైతు అధ్యక్షుడు సిద్ధారెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు శ్రీ హరిరెడ్డి పాల్గొన్నారు. పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పార్టీ, జేసీఎస్ మండల కన్వీనర్‌లు అట్లా రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీలు తిరుపతిరెడ్డి, గాలిబోయిన ధనుంజయ్, ఎస్‌కే రహీం పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగనన్న పాలనలోనే పేదలకు ఆర్థిక భరోసా దక్కిందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసలరెడ్డి అన్నారు. జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం హనుమంతునిపాడు, గాయం వారిపల్లి, కొత్తూరు, తురకపల్లి, దాసరిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.మండల గృ హ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, యూత్ అధ్యక్షుడు దాసరిపల్లి గ్రామ సర్పంచ్ భవనం క్రిష్ణారెడ్డి, నాయకులు యక్కంటి వీరనారాయణరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, గాయంవారిపల్లి సర్పంచ్ గాయం రామక్రిష్ణారెడ్డి, హనుమంతునిపాడు సర్పంచ్ కత్తిరాజారావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెబోయిన గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరుతో పండుగ నెలకొందని ఎంపీటీసీ ఎస్ రమణమ్మ అన్నారు. మండల పరిధిలోని తలకొండపాడులో ఎంపీటీసీ ఎస్ రమణమ్మ ఆధ్వర్యంలో, మారెళ్లలో పరిమి వెంకట్రావ్, గుంటుపల్లిలో మాజీ సర్పంచ్ పర్చూరి రమేష్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. కందుకూరి శ్రీనివాసులు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పీసీపల్లి): మండలంలో జగనన్నే మన భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. సీఎస్‌పురంలో పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, అయ్యలూరివారిపల్లిలో వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులు వారి ఇళ్లకు స్వచ్ఛందంగానే జగనన్న స్టిక్లరు అతికించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి, యూత్ అధ్యక్షుడు అటెలయ్య, సచివాలయాల మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, సంగిశెట్టి వాసు, తోట రమేష్, షేక్‌ఖాజా, బోయిన మహేంద్ర, వైస్ ప్రెసిడెంట్ జిలకర్ర రామయ్య పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు నిర్వహించారు. ఊళ్లపాలెంలో ఉప సర్పంచ్ కాళహస్తి వెంకారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. తన పరిధిలోని 600 గృహాలు పూర్తి కావడంతో మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావుకు ప్రజా మద్దతు పుస్తకాలు అందించారు. సచివాలయ కన్వీనర్ బిళ్లా కోటేశ్వరరావు, ఎంపీటీసీ తంబు ఆదినారాయణ, తంబు రఘురామయ్య, కుర్రి నరసింహారావు, అరవ శ్రీనివాసులరెడ్డి, పురిణి దేవారెడ్డి, ఆరేటి విజయ్, తంబు నాగార్జున పాల్గొన్నారు.

కందుకూరు పట్టణంలో : కందుకూరు అర్బన్: పట్టణంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. ఆదివారం 4, 5, 12, 18 వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీఎస్ కో ఆర్డినేటర్లు, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు, వార్డు వలంటీర్లు వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాలను లబ్ధిదారులకు వివరించారు. గణేషం గంగిరెడ్డి, కృష్ణారెడ్డి, గేరా మనోహర్, కట్టా శరత్, చనమాల శ్రీధర్, పంది కోటేశ్వరరావు, చనమాల రామారావు తదితరులు పాల్గొన్నారు.



హనుమంతునిపాడులో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న నేతలు



కందుకూరు 5వ వార్డులో జగనన్నే మా భవిష్యత్‌లో పాల్గొన్న నేతలు

గ్రామ గ్రామాన వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలి



వీరభద్రాపురంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

పామూరు: మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రతి గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండా రెప రెపలాడాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని వీరభద్రాపురంలో గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను ఆదివారం ఎమ్మెల్యే బుర్రా ఎంపీపీ, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల సాయంతో ప్రతి పథకాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందిస్తున్నారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, పార్టీకోసం పనిచేసేవారికి పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. మండలంలోని ప్రతిగ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేద్దామన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే ఎంపీపీ, జెడ్పీటీసీ, పార్టీ నాయకుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుకోవాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, వచ్చే ఎన్నికల్లో తమకు అండగా నిలవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, రామిరెడ్డి, ఎంపీటీసీ గట్లా శివకుమారి, రెక్కల అనితారెడ్డి, పిడికిటి సుబ్బరత్తమ్మ, కూండ్ల సురేంద్ర, ప్రభాకర్, మిరియం రామారావు పలువురు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికే 'కాఫీ విత్ గృహసారథి'



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న వరికూటి

కొండపి: స్థానిక సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించడానికి కాఫీ విత్ గృహసారథి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని మూగచింతల సచివాలయం పరిధిలో గుర్రప్పడియ గ్రామానికి చెందిన గృహసారథి మేడిద శ్రీనివాసులు ఇంటి వద్ద ఆదివారం ఉదయం కాఫీ విత్ గృహసారథి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను వరికూటికి విన్నవించారు. జెడ్పీటీసీ మారెడ్డి అరుణకుమారి, సర్పంచ్ ఆళ్ల సుజాత, పార్టీ నాయకులు మారెడ్డి వెంకటాద్రిరెడ్డి, ఆళ్ల శ్రీనివాసులరెడ్డి, బచ్చల కోటు తదితరులు పాల్గొన్నారు.